26-06-23 ప్రాతః మురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం

## "మధురమైన పిల్లలూ - మీరు మనుష్యుల నుండి దేవతలుగా అయ్యేందుకు ఈశ్వరుని ఒడి తీసుకున్నారు, వారి శ్రీమతమే మిమ్మల్ని మనుష్యుల నుండి దేవతలుగా తయారుచేస్తుంది"

**ప్రశ్న:-** మీరు మరణిస్తే మీకు సంబంధించినంత వరకు ప్రపంచం మరణించినట్లే – దీని అర్థమేమిటి?

**జవాబు:-** పిల్లలైన మీరు ఎప్పుడైతే తండ్రి వద్ద జీవిస్తూ మరణిస్తారో, అప్పుడు మొత్తం ప్రపంచమంతా అంతమైపోతుంది. ఇతర మానవులు ఏ ప్రపంచంలోనైతే మరణిస్తారో మళ్ళీ అదే ప్రపంచంలో జన్మ తీసుకుంటారు కానీ మీ జన్మ మళ్ళీ ఈ పాత ప్రపంచంలో జరగదు, కొత్త జన్మ కొత్త ప్రపంచంలో జరుగుతుంది. పిల్లలైన మీకు స్వర్గ రాజ్యాధికారము లభిస్తుంది.

**పాట:-** నీ దారిలోనే మరణిస్తాము...

**ధారణ కొరకు ముఖ్య సారము:-**

1. మమ్మా, బాబాను ఫాలో చేసి సూర్యవంశములోకి రావాలి. మన్మతముపై నడవకూడదు. శ్రీమతం ద్వారా ఉన్నతమైన దైవీ పదవిని పొందాలి.
2. మేము బాబాకు చెందినవారిగానే ఉంటాము – ఈ నిశ్చయములోనే ఉండాలి, ఎప్పుడూ ఏ విషయంలోనూ సంశయం రానివ్వకూడదు.

**వరదానము:- తండ్రి యొక్క ప్రతి డైరెక్షన్ మరియు నియమము ద్వారా లాభాన్ని పొందే మర్యాదా పురుషోత్తమ భవ**

ఎంతగా నియమములో ఉంటారో అంతగా లాభము ఉంటుంది – అని అంటారు, అందుకే అమృతవేళ నుండీ ఏ–ఏ నియమాలైతే తయారై ఉన్నాయో వాటి నుండి ఎప్పుడూ పక్కకు రాకండి. చదువు, అమృతవేళ, సేవ – ఈ విధంగా దినచర్య ఏదైతే తయారుచేయబడి ఉందో, దానిపై మనసు లగ్నమవ్వకపోయినా కానీ దినచర్యలో దేనినీ మిస్ చేయకండి. ఏ విధంగా భక్తులు నియమ పాలనను తప్పకుండా చేస్తారు, మందిరములో మనసు లగ్నమవ్వకపోయినా కానీ తప్పకుండా వెళ్తారు. మీరైతే స్వయం లా–మేకర్లు, ఈ అనుభవముతో ప్రతి నియమాన్ని పాలన చేస్తూ వెళ్ళినట్లయితే మర్యాదా పురుషోత్తములుగా అయిపోతారు.

**స్లోగన్:- ఎవరి వద్దనైతే సంతుష్టత అనే విశేష గుణము ఉంటుందో వారి వద్దకు అన్ని గుణాలూ స్వతహాగా వస్తూ ఉంటాయి.**

27-06-23 ప్రాతః మురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం

## "మధురమైన పిల్లలూ - సత్యాతి-సత్యమైన ఆత్మిక బ్రాహ్మణులైన మీరు కొత్త ప్రపంచ స్థాపనకు నిమిత్తులు, మీరు మీ అశ్వము(శరీరము)ను ఈ యజ్ఞంలో స్వాహా చేయాలి"

**ప్రశ్న:-** అవస్థను స్థిరముగా (ఏకరసంగా), అచలముగా తయారుచేసుకునేందుకు సాధనమేమిటి?

**జవాబు:-** ఎప్పుడైతే నిరంతరం యోగంలో ఉంటారో, అప్పుడే అవస్థ స్థిరంగా తయారవుతుంది. ఎప్పుడైతే ఎవరిపైనైనా మమకారము ఉంటుందో అప్పుడే యోగము తెగిపోతుంది, అందుకే నష్టోమోహులుగా అవ్వండి. బుద్ధిని పవిత్రంగా తయారుచేసుకోండి. జ్ఞాన ధారణ కూడా పవిత్రమైన బుద్ధిలో జరుగుతుంది, అందుకే బుద్ధి రూపీ పాత్ర స్వచ్ఛముగా ఉండాలి, తండ్రితో యోగము జోడించబడి ఉండాలి.

**పాట:- ఇదే వసంతము...**

**ధారణ కొరకు ముఖ్య సారము:-**

1. యోగాగ్నితో వికర్మల మాలిన్యాన్ని భస్మం చేసుకొని సుందరంగా అవ్వాలి. పవిత్రంగా అయి అందరిపైనా పవిత్రత యొక్క దయను చూపించాలి.
2. స్వయాన్ని ఎటువంటి అచల్ ఘర్ (అచంచలమైన గృహం) గా తయారు చేసుకోవాలి అంటే ఇక ఏ వికర్మ జరగకూడదు. స్మృతి యొక్క కృషితో తమ అవస్థను పరిపక్వముగా తయారుచేసుకోవాలి.

**వరదానము:- స్వయాన్ని అవతరించిన అవతారముగా భావిస్తూ సదా ఉన్నత స్థితిలో ఉండే ఆకాశంలో నివసించే ఫరిశ్తా భవ**

ఏ విధంగా తండ్రి అవతరించారో, అదే విధంగా శ్రేష్ఠ ఆత్మలైన మీరు కూడా సందేశాన్ని ఇచ్చేందుకు పై నుండి అవతరించారు. మీరు సూక్ష్మవతనములో లేదా మూలవతనములో నివసించేవారు. దేహ-భానం రూపీ మట్టిపై లేక పృథ్వీపై మీ బుద్ధి రూపీ పాదము మోపబడదు, అందుకే ఫరిశ్తాల పాదాలను సదా నేల కన్నా పైన ఉన్నట్లుగా చూపిస్తారు. కావున మీరందరూ ఉన్నత స్థితిలో స్థితులై ఉండే, ఆకాశంలో నివసించే అవతరించినటువంటి అవతారాలు, ఇదే స్మృతితో ఎగిరే కళలో ఎగురుతూ ఉండండి.

**స్లోగన్:- స్వ-పరివర్తన చేసుకునే తీవ్ర పురుషార్థీ పిల్లలకే తండ్రి ఆశీర్వాదాల యొక్క అభినందనలు లభిస్తాయి.**

28-06-23 ప్రాతః మురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం

## "మధురమైన పిల్లలూ - ఇప్పుడు పుణ్యాత్ములుగా అయ్యేందుకు పరమ శిక్షకుని శిక్షణలను ధారణ చేయండి, పాప కర్మల ఖాతాలను యోగము ద్వారా సమాప్తం చేయండి"

**ప్రశ్న: -** అతి ప్రియమైన తండ్రిపై కూడా చాలా మంది పిల్లలకు అప్పుడప్పుడు సంశయం ఉత్పన్నమవుతుంది - ఎందుకు మరియు ఎప్పుడు?

**జవాబు: -** పిల్లలు ఎప్పుడైనా ఇతరుల మాటలలోకి వస్తే, అలా సాంగత్య దోషంలోకి రావడం వలనే సంశయం ఉత్పన్నమవుతుంది. ఇక్కడ నుండి బయటకు వెళ్ళారంటే ఇక్కడిది ఇక్కడే ఉండిపోతుంది. ఎలా మర్చిపోతారంటే ఇక తమ క్షేమ-సమాచారాలను కూడా ఇవ్వరు, క్లాసుకు కూడా వెళ్ళరు, మురళి కూడా చదవరు, అందుకే బాబా అంటారు - పిల్లలూ, ఈ సాంగత్య దోషం నుండి చాలా జాగ్రత్తగా ఉండండి. ఎప్పుడూ ఎవరి మాటలలోకీ రాకండి.

**పాట:- ఈ పాపపు ప్రపంచం నుండి...**

**ధారణ కొరకు ముఖ్య సారము:-**

1. మధురమైన ఇంట్లోకి వెళ్ళేందుకు చాలా-చాలా మధురంగా అవ్వాలి. ఎప్పుడూ సాంగత్య దోషంలోకి వచ్చి తండ్రిని మర్చిపోకూడదు, సంశయం ఉత్పన్నమవ్వనివ్వకూడదు.
2. అంతిమ వినాశన దృశ్యాన్ని చూసేందుకు పక్కా బ్రాహ్మణులుగా, సేవాధారులుగా అవ్వాలి. తండ్రికి చెందినవారిగా అయి తండ్రిని అప్రతిష్ఠపాలు చేయకూడదు.

### వరదానము:- దివ్య బుద్ధి మరియు ఆత్మిక దృష్టి యొక్క వరదానము ద్వారా నంబర్ వన్ తీసుకునే శ్రేష్ఠ పురుషార్థీ భవ

బ్రాహ్మణ పిల్లలైన ప్రతి ఒక్కరికీ జన్మించటంతోనే దివ్య బుద్ధి మరియు ఆత్మిక దృష్టి యొక్క వరదానము ప్రాప్తిస్తుంది. ఈ వరదానమే బ్రాహ్మణ జీవితము యొక్క పునాది. ఈ రెండు విషయాల ఆధారంగానే సంగమయుగ పురుషార్థుల నంబరు తయారవుతుంది. ప్రతి సంకల్పము, మాట మరియు కర్మలో వీటిని ఎవరు ఎంతగా ఉపయోగిస్తారో, అంతగానే ముందు నంబరు తీసుకుంటారు. ఆత్మిక దృష్టి ద్వారా వృత్తి మరియు కృతి స్వతహాగానే మారిపోతాయి. దివ్య బుద్ధితో యథార్థ నిర్ణయం తీసుకోవటం ద్వారా స్వయము, సేవ, సంబంధ-సంపర్కాలు... యథార్థముగా, శక్తిశాలిగా అవుతాయి.

### స్లోగన్:- ఎప్పుడైతే సంకల్పాలు, మాటలు మరియు కర్మలలో పవిత్రత యొక్క ధారణ జరుగుతుందో, అప్పుడే ముఖకవళికలలో ఆత్మికత యొక్క ప్రకాశము వస్తుంది.

29-06-23 ప్రాతః మురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం

# "మధురమైన పిల్లలూ - ఈశ్వరీయ బాల్యాన్ని మర్చిపోయి ఉన్నతోన్నతమైన వారసత్వాన్ని పోగొట్టుకోకూడదు, పూర్తిగా పాస్ అయినట్లయితే సూర్యవంశములో రాజ్యము లభిస్తుంది"

**ప్రశ్న:-** సత్యయుగము మరియు త్రేతాయుగములలో ఏ ఆత్మకూ తమ కర్మల గురించి పశ్చాత్తాపపడవలసిన అవసరం ఉండదు - ఎందుకు?

**జవాబు:-** ఎందుకంటే, సత్య, త్రేతాయుగాలలో ఏ ఆత్మలైతే వస్తారో, వారు సంగమము యొక్క ప్రారబ్ధాన్నే అనుభవిస్తారు, వారు సంగమములో తండ్రి ద్వారా ఎటువంటి కర్మలను నేర్చుకున్నారంటే వాటి వలన 21 జన్మల వరకు వారు కర్మల గురించి పశ్చాత్తాపపడవలసిన అవసరమేమీ ఉండదు. ఇప్పుడు తండ్రి ఎటువంటి కర్మలను నేర్పిస్తారంటే, వాటి ద్వారా ఆత్మ కర్మాతీతముగా అవుతుంది. మళ్ళీ ఏ కర్మల ఫలముగానూ దుఃఖాన్ని అనుభవించవలసిన అవసరము ఉండదు.

**పాట:- బాల్యపు రోజులను మర్చిపోకూడదు...**

**ధారణ కొరకు ముఖ్య సారము:-**

1. 8 గంటలు పాండవ గవర్నమెంటుకు తప్పకుండా సహాయం చేయాలి. స్మృతిలో ఉంటూ విశ్వాన్ని పావనముగా తయారుచేసే సేవను చేయాలి.
2. ఎప్పుడూ ఎటువంటి తప్పుడు కర్మలు చేసి సద్గురువును నిందింపజేయకూడదు. మమ్మా-బాబాల వంటి పురుషార్థము చేసి సూర్యవంశీ రాజ్యాన్ని తీసుకోవాలి.

## వరదానము:- దివ్య బుద్ధి యొక్క వాహనము ద్వారా మూడు లోకాలను విహరించే జ్ఞాన స్వరూప విద్యాపతి భవ

దివ్య బుద్ధి అనగా హోలీహంస బుద్ధి. హంస అనగా పాలు మరియు నీటిని, ముత్యాలను మరియు రాళ్ళను గుర్తించి ముత్యాలను గ్రహించేవారు, అందుకే హోలీహంస సంగమయుగీ జ్ఞాన స్వరూపమైన విద్యా దేవి సరస్వతి యొక్క వాహనము. మీరందరూ జ్ఞాన స్వరూపులు, అందుకే మీరు విద్యాపతులు లేక విద్యాదేవిలు. ఈ వాహనము దివ్య బుద్ధికి గుర్తు. ఈ దివ్య బుద్ధి యొక్క వాహనము ద్వారా మీరు మూడు లోకాలను విహరిస్తారు. ఈ వాహనము అన్ని వాహనాల కన్నా తీవ్రగతి కలిగినది.

## స్లోగన్:- మీ సర్వశక్తులను ఇతర ఆత్మల కోసం విల్ చేయడమే సర్వ శ్రేష్ఠ సేవ.

30-06-23 ప్రాతః మురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం

# "మధురమైన పిల్లలూ - ఈ పాత ప్రపంచము, పాత రంగస్థలము నుండి ఇప్పుడు మనసును తొలగించి వేయండి, మీరు తండ్రి వద్దకు తిరిగి వెళ్ళాలి, కావున ఇంటిని స్మృతి చేయండి"

**ప్రశ్న: -** తమ అవస్థను బాగా తయారుచేసుకొనేందుకు ఏ విషయముపై చాలా-చాలా ధ్యానము ఉంచాలి?

**జవాబు: -** భోజనంపై ధ్యానం పెట్టాలి. వివేకవంతులైన పిల్లలు యోగములో ఉంటూ తమ చేతులతో భోజనాన్ని తయారుచేసుకుంటారు మరియు తింటారు. ఒకవేళ ఎవరైనా బాబాను స్మృతి చేస్తూ, ప్రేమగా కూర్చుని భోజనం తయారుచేసుకున్నారు మరియు తిన్నారు అంటే అవస్థ చాలా బాగా తయారు అవ్వగలదు. బాబా స్మృతిలో భోజనం తయారు చేసినట్లయితే బాబా కూడా భావనను స్వీకరిస్తారు. సర్వీసబుల్ పిల్లలు చాలా చురుకైనవారిగా అవ్వాలి. అన్ని రకాల సేవలను తమ చేతులతోనే చేసుకోవాలి.

**పాట: -** నాకు ఆధారాన్ని ఇచ్చేవారు...

**ధారణ కొరకు ముఖ్య సారము:-**

1. మీతో మీరు లేక పారలౌకిక తండ్రితో మాట్లాడుతూ విచార సాగర మంథనములో బుద్ధిని బిజీగా ఉంచుకోవాలి. స్వదర్శన చక్రధారులుగా అవ్వాలి.
2. ఇప్పుడు మనం తిరిగి ఇంటికి వెళ్తున్నాము, ఇది శోక వాటిక, దీని నుండి మమకారాన్ని తొలగించి వేయాలి. కొత్త ప్రపంచముతో మీ మనసును జోడించాలి.

## వరదానము:- హృదయాభిరాముడైన తండ్రి స్మృతి ద్వారా మూడు కాలాలను మంచిగా తయారుచేసుకునే ఇచ్ఛా ముక్త భవ

ఏ పిల్లల హృదయములో ఒక్క హృదయాభిరాముడైన తండ్రి స్మృతి ఉంటుందో, వారు సదా వాహ్-వాహ్ అనే పాటను పాడుతూ ఉంటారు, వారి మనస్సు నుండి స్వప్నంలో కూడా "అయ్యో" అనే పదము వెలువడదు ఎందుకంటే ఏదైతే జరిగిందో అది కూడా వాహ్, ఏదైతే జరుగుతూ ఉందో అది కూడా వాహ్ మరియు ఏదైతే జరగనున్నదో అది కూడా వాహ్. మూడు కాలాలూ వాహ్-వాహ్ అనగా చాలా-చాలా మంచివి. ఎక్కడైతే అంతా మంచిగా ఉంటుందో, అక్కడ ఏ కోరిక ఉత్పన్నమవ్వదు ఎందుకంటే ఎప్పుడైతే అన్ని ప్రాప్తులూ ఉంటాయో అప్పుడే మంచి అని అంటారు. ప్రాప్తి సంపన్నముగా అవ్వడమే ఇచ్ఛా ముక్తులుగా అవ్వడము.

## స్లోగన్:- సంస్కారాలను ఎంత శీతలముగా తయారుచేసుకోండి అంటే, ఆవేశము లేక అధికారం యొక్క సంస్కారాలు అసలు ఇమర్జ్ అవ్వకూడదు.

01-07-23 ప్రాతః మురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనం

## "మధురమైన పిల్లలూ - మీరు మీ తనువు, మనస్సు, ధనముల ద్వారానే భారత్‌ను పావనముగా తయారుచేసే సేవను చేయాలి, ఈ భారత్‌ను మాయా రావణుడి నుండి విడిపించాలి"

**ప్రశ్న:-** ఏ పిల్లలైతే దేహీ-అభిమానులుగా ఉండేందుకు పురుషార్థము చేస్తారో, వారు ఏ చింత నుండి విముక్తులవుతారు?

**జవాబు:-** ఈ పాత శరీరపు కర్మభోగము ఏదైతే ఘడియ-ఘడియ దుఃఖము రూపంలో వస్తుందో, లెక్కాచారాలు ఏవైతే తీర్చుకోవలసి వస్తుందో, ఈ చింత నుండి వారు విముక్తులవుతారు ఎందుకంటే - ఇప్పుడు మేము పాత లెక్కాచారాలను సమాప్తం చేసుకుని కర్మాతీతులుగా అవ్వాలి, మళ్ళీ అర్ధకల్పం కోసం ఏ విధమైన రోగమూ మా వద్దకు రాలేదు అని వారి బుద్ధిలో ఉంటుంది. బాబా ఎటువంటి ఫస్ట్ క్లాస్ నేచర్ క్యూర్ చేస్తారంటే, దాని ద్వారా ఇక రోగం యొక్క నామ-రూపాలు కూడా మిగలవు.

**పాట:-** నీవే తల్లివి, తండ్రివి...

**ధారణ కొరకు ముఖ్య సారము:-**

1. భారత్‌ను సుసంపన్నంగా తయారుచేయడంలో మీ తనువు, మనస్సు, ధనము అన్నింటినీ సఫలం చేసుకోవాలి. చాలా, చాలా మధురంగా అయి సేవ చేయాలి. సత్య ఖండాన్ని స్థాపన చేయడానికి సత్యంగా అవ్వాలి.
2. విజయమాలలో స్మరింపబడేందుకు స్మృతి రేస్‌ను చేయాలి. నడుస్తూ, తిరుగుతూ, కార్యము చేస్తూ తండ్రి-టీచర్-సద్గురువును స్మృతి చేయాలి.

## వరదానము:- త్యాగము మరియు తపస్య యొక్క సహయోగం ద్వారా సేవలో సఫలతను ప్రాప్తి చేసుకునే నిరంతర తపస్వీమూర్త భవ

సేవాధారి అనగా త్యాగీ మరియు తపస్వీమూర్తి. త్యాగము మరియు తపస్య, రెండింటి సహయోగం ద్వారా సేవలో సదా సఫలత లభిస్తుంది. తపస్య అంటే ఒక్క తండ్రి తప్ప మరెవ్వరూ లేకుండా ఉండడము, నిరంతరము ఇదే తపస్య చేస్తూ ఉన్నట్లయితే మీ సేవాస్థానము తపస్యా కుండముగా అయిపోతుంది. ఇటువంటి తపస్యా కుండమును తయారుచేసినట్లయితే దీపపు పురుగులు వాటంతటఅవే వస్తాయి. మనసా సేవ ద్వారా శక్తిశాలీ ఆత్మలు ప్రత్యక్షమవుతాయి. ఇప్పుడు మనసా ద్వారా ధరణిని పరివర్తన చేయండి - వృద్ధి చేసేందుకు ఇదే విధి.

## స్లోగన్:- నమ్రత మరియు ఓర్పు యొక్క శక్తితో క్రోధాగ్నిని శాంతము చేయండి.

02-07-23 ప్రాతః మురళి ఓంశాంతి "అవ్యక్త బాప్‌దాదా" రివైజ్ - 26-01-95 మధువనం

## "బ్రహ్మాబాబా యొక్క మరొక రెండు అడుగులు - ఆజ్ఞాకారీ, విశ్వాసపాత్రులు"

❖ ఈ రోజు బాప్‌దాదా నలువైపులా ఉన్న స్నేహీ మరియు సహయోగీ పిల్లలను మరియు శక్తిశాలి, సమానులైన పిల్లలను చూస్తున్నారు. పిల్లలందరూ స్నేహీలుగానే ఉన్నారు కానీ శక్తిశాలిగా యథాశక్తిగా ఉన్నారు. స్నేహీ పిల్లలకు స్నేహానికి ప్రతిఫలంగా పదమాల రెట్లు స్నేహము మరియు సహయోగము ప్రాప్తిస్తాయి. శక్తిశాలి, సమానులైన పిల్లలకు సదా సహజ విజయీ భవ అన్న ప్రతిఫలం లభిస్తుంది.

❖ బ్రహ్మాబాబా నంబర్ వన్ ఎందుకు అయ్యారు? రెండడుగుల గురించి ఇంతకుముందు విన్పించాము కదా! మూడవది – సదా తండ్రి, శిక్షకుడు మరియు సద్గురువుకు ఆజ్ఞాకారిగా అయ్యారు. ప్రతి ఆజ్ఞకు – నేను హాజరై ఉన్నాను అని అన్నారు. తండ్రి ఆజ్ఞ ఏమిటంటే – సదా సర్వ ఖజానాల వారసత్వంలో సంపన్నంగా అవ్వాలి మరియు తయారుచెయ్యాలి. కావున సర్వ ఖజానాలను – జ్ఞానము, శక్తులు, గుణాలు, శ్రేష్ఠ సమయము, శ్రేష్ఠ సంకల్పాల ఖజానాను మొదటి రోజు నుండి చివరి రోజు వరకు కార్యంలో వినియోగించారు అన్నది ప్రత్యక్షంగా చూసారు.

❖ కావున చెక్ చేసుకోండి – స్థితిలో, సేవలో, కర్మ అనగా సంబంధ, సంపర్కములలో (సంబంధం మరియు సంపర్కంలోకి రావడమే కర్మ) మూడింటిలోనూ సదా ఫాలో ఫాదర్‌గా ఉన్నారా? ప్రతి ఆజ్ఞ కేవలం బుద్ధి వరకే ఉంటోందా లేక కర్మలోకి కూడా వస్తోందా?

❖ నాలుగవ అడుగు విశ్వాసపాత్రులుగా ఉండాలి. ఎప్పుడూ మనసు ద్వారా, బుద్ధి ద్వారా, సంకల్పాల ద్వారా బాబాకు అవిశ్వాసపాత్రులుగా అవ్వకూడదు. విశ్వాసపాత్రులు అంటే అర్థమే సదా ఒక్క తండ్రి తప్ప మరెవ్వరూ లేకుండా ఉండడం. సంకల్పంలో కూడా దేహము, దేహ సంబంధాలు, దేహ పదార్థాలు లేక దేహధారీ వ్యక్తులు ఆకర్షించకూడదు.

**వరదానము:- సాక్షీ స్వరూప స్థితి ద్వారా హీరో పాత్రను అభినయించే సహజ పురుషార్థీ భవ**

సాక్షీ స్వరూప స్థితి డ్రామాలో హీరో పాత్రను అభినయించడంలో సహయోగిగా అవుతుంది. ఒకవేళ సాక్షీ స్వరూప స్థితి లేకపోతే హీరో పాత్రను అభినయించలేరు. సాక్షీ స్వరూప స్థితి అనగా దేహం నుండి అతీతంగా ఆత్మ తన యజమానత్వపు స్థితిలో స్థిరమై ఉండడము. దేహం నుండి కూడా అతీతంగా ఆత్మ సాక్షీగా, యజమానిగా ఉండడము. ఈ దేహముతో కర్మ చేయించే ఇటువంటి సాక్షీ స్థితియే సహజ పురుషార్థమును అనుభవం చేయిస్తుంది ఎందుకంటే ఈ స్థితిలో ఎటువంటి విఘ్నము లేక కష్టము రాలదు. ఇదే ముఖ్యమైన అభ్యాసము, ఈ అభ్యాసము ద్వారానే చివరిలో విజయులుగా అవుతారు.

**స్లోగన్:- ఫరిశ్తాగా అవ్వాలంటే మీ సర్వ సంబంధాలను ఒక్క ప్రభువుతోనే జోడించండి.**